# February - 2021





నాగేశ్వరరాజుకు అవార్డు అందజేస్తున్న సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు

## ఆదర్శ రైతులకు అవార్డు

కార్వేటినగరం: మండలంలోని స్వామిరాజుకండ్రిగకు చెందిన నాగేశ్వరరాజు, నారాయణవనం మండలం పాలమంగళానికి చెందిన కరుణాకర్‌కు మహేంద్ర సమృద్ధి ఇండియా అగ్రి అవార్డు-2020లను రాస్ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు శుక్రవారం అందజేశారు. మహేంద్ర కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణ, కేవీకే శాస్త్రవేత్తలు మనోహర్, రామకుమార్ పాల్గొన్నారు.

## జాతీయ ఉద్యాన ఉత్సవం



రైతులకు అవగాహన కల్పిస్తున్న కే వి కే సీనియర్ శాస్త్రవేత్త

**యర్రవారిపాళెం, ఫిబ్రవరి 12 (ప్రభన్యూస్)** రాస్ కృషి విజ్ఞాన కేంద్రం వారి ఆధ్వర్యంలో ఐ ఐ హెచ్ ఆర్ భారతీయ ఉద్యాన పరిశోధన సంస్థ బెంగళూరు వారి చే జాతీయ ఉద్యాన ఉత్సవ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఏర్పాట్లు చేసి సాంకేతిక వ్యవసాయ యర్ర వారిపాళెం మండలంలోని ఉదయ మాణిక్యం పంచాయతీలో సుమారు 100 మంది రైతులకు వీక్షింప చేయడం జరిగింది. ఈ సందర్భంగా కే వి కే సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ వివిధ రకాల ఉద్యాన పంటలు పై రూపొందించిన ఐ ఐ హెచ్ ఆర్ రకాలను అనుకూలతలను బట్టి వాటిని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త లు సుధాకర్ రామ్ కుమార్, కృష్ణా రెడ్డి, రైతు సంఘాల అధ్యక్షులు రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## భూసార పరీక్షలతో అధిక దిగుబడులు



సదస్సులో ప్రసంగిస్తున్న శాస్త్రవేత్తలు

రేణిగుంట, ఫిబ్రవరి 26: భూసార పరీక్షలతో అధిక దిగుబడులు సాధ్యమని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ రమణ అన్నారు. శుక్రవారం స్థానిక ఆంజనేయపురం రాస్ కృషి విజ్ఞాన కేంద్రంలో నీరు, శక్తి, జలవనరుల సంరక్షణపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ మాట్లాడుతూ.. పంటల సాగులో నీరు ఓ ఇంధనమని గుర్తుచేశారు. రైతులు రాయితీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సీనియర్ శాస్త్రవేత్త శ్రీనివాసులు మాట్లాడుతూ సోలార్ ఎనర్జీ యంత్ర పరికరాల వినియోగంపై దృష్టిసారించాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త గయాజ్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యవసాయంలో వనరులే రైతుకు లాభదాయకం



**రేణిగుంట ఫిబ్రవరి 26 ప్రభాతవార్త**

వ్యవసాయంలో రైతులునీరు,విద్యుచ్ఛక్తితదితర వనరులను సక్రమంగా వినియోగించుకుంటే లాభసాటి పంటలు పండించవచ్చునని రాస్‌కృషివిజ్ఞానకేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ శ్రీనివాసులు అన్నారు. రేణిగుంట మండలం చైతన్యపురం రాస్‌కృషివిజ్ఞానకేంద్రంలో శుక్రవారం నీరు-శక్తివనరులపై ప్రత్యేక అవగాహనసదస్సు జరిగింది. నేల, నీరు, విద్యుత్ ఎలా వినియోగం చేయాలో సదస్సు లోవివరించారు. కూలీల సమస్యలను అధిగమించడానికి కొత్తవ్యవసాయ పద్ధతులను, యంత్రాలనువినియోగించుకోవాలన్నారు. రైతులకు తొన్న, బంతి నారు,నిమ్మగడ్డి పంపిణీచేశారు. సదస్సులో వ్యవసాయ యాంత్రీకరణ విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రమణ, గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అబ్దుల్‌గయాజ్, వ్యవసాయాధికారి శ్రీనివాసులు, తులసీమణి, పద్మజ, సుధాకర్, రైతులు, వివిధ కంపెనీల డీలర్లు, వ్యవసాయ విద్యార్థులు పాల్గొన్నారు.



## సేంద్రీయ వ్యవసాయం లాభదాయకం



**రేణిగుంట ఫిబ్రవరి 20 ప్రభాతవార్త**

భవిష్యత్తులో సేంద్రీయ వ్యవసాయం ఎంతో లాభదాయకమని గుంటూరు లాం ఆచార్య ఎన్‌జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రధాన శాస్త్రవేత్త ముకుందరావు అన్నారు. రేణిగుంట మండలం చైతన్యపురం రాస్‌కృషి విజ్ఞానకేంద్రంలో 2020-21 చేపట్టిన కార్యక్రమాలు, 2021-22 చేపడుతున్న ప్రణాళికలపై శాస్త్రీయ సలహామండలి సమావేశం శనివారం జరిగింది. ముందుగా అధికారులు కృషివిజ్ఞానకేంద్రాన్ని సందర్శించారు. తరువాత జరిగిన కార్యక్రమంలో పలువురు శాస్త్రవేత్తలు మాగాణి, మెట్ట, వాణిజ్య పంటల్లో రైతులు అధిక దిగుబడి సాధించడానికి ఎలాంటి వ్యవసాయ పద్ధతులు అవలంభించాలో వివరించారు. సమావేశంలో సీనియర్ శాస్త్రవేత్త కృషివిజ్ఞాన కేంద్రం హెడ్ డాక్టర్ శ్రీనివాసులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం శాస్త్రవేత్తలు రామకృష్ణారావు, సునీత, జాన్, కరిముల్లా, ధరపాని, మల్లికార్జున సంధ్య, అరుణ, గీతారాణి, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సస్యరక్షణ ద్వారా మంచి దిగుబడులు



[illegible]